W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

14-3-2025

## ఉత్తర-దక్షిణ రైల్వే హబ్‌గా ఖమ్మం

- ఖమ్మం రైల్వే ఆధునీకరణ
- ప్రయాణికులకు కొత్త హంగులు
- రూ. 25.41 కోట్లతో స్టేషన్ అభివృద్ధి
- అమృత్ భారత్ ప్రాజెక్ట్ కింద ఖమ్మం స్టేషన్
- ప్రపంచ స్థాయి వసతులతో ఖమ్మం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం
- మరో కొద్ది నెలల్లో పూర్తి కాబోయే స్టేషన్ అభివృద్ధి పనులు
- తెలంగాణ రైల్వే స్టేషన్లకు కేంద్రం పెద్దపీట.
- రాష్ట్రంలోని 40 ప్రధాన స్టేషన్ల అభివృద్ధికి రూ. 2,737 కోట్ల భారీ నిధులు



03

## ఎల్ఆర్ఎస్ ... పక్కా స్కామ్!

- ఖమ్మం ప్రజలకు కొత్త భారమైన ఎల్ఆర్ఎస్!
- ఓపెన్ స్పేస్ చార్జీల మాయ .. కోట్లకు కోట్ల వసూళ్లు!
- లేని పార్కుల పేరుతో డబ్బుల దోపిడీ .. ఖమ్మం ప్రజలు ఎవరు అడుగుతారు?
- ఒకే లేఔట్ ..ఒక్కో ప్లాట్‌కు ఒక్కో రేటు! లెక్కలు ఏంటి?
- గామపంచాయతీ ప్లాట్లు అక్రమమా? మరి అనుమతిచ్చిన అధికారులు?
- ప్రభుత్వ శాఖలే అనుమతిస్తే, ఇప్పుడు అక్రమం ఎలా?
- డబ్బు చెల్లిస్తే దొంగ గౌరవస్తుడవుతాడా?



11

## బుల్లెట్‌పై వెళ్తూ.. పంటలను చూస్తూ..

- ఎండిన పంటలను పరిశీలించిన కలెక్టర్ ముజ్మిలిఖాన్..
- రైతుల పంటలు కాపాడేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశం
- గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండావన్న కలెక్టర్
- రైతులకు వాస్తవ పరిస్థితులపై సమగ్ర సమాచారం తెలియజేయాలి
- సారునీరు వృధా కాకుండా అధికారులు సమన్వయంతో చివరి ఆయకట్టు వరకు నీటి నిర్వహణ చేపట్టాలి
- పాలేరు రిజర్వాయర్ సందర్శించి క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



02



02

### ఖమ్మం నుండి కరీంనగర్ వరకు

# బియ్యం స్కామ్

## ఖమ్మంలో భారీ అక్రమ రవాణా గుట్టురట్టు!

- 540 క్వింటాల రేషన్ బియ్యం స్వాధీనం..
- వెనుక ఉన్న ముఠా ఎవరు?
- రెండు లారీలను పట్టుకుని, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న అధికారులు
- కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి తరలింపు
- జిల్లా నుంచి సేకరించిన రేషన్ బియ్యం
- ఆసక్తికర విషయాలు వెల్లడించిన డ్రైవర్లు

ఖమ్మం, మహా

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామ సమీపంలో అక్రమ రేషన్ బియ్యం రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు  ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడిలో రెండు లారీలను స్వాధీనం చేసుకొని, అందులో ఉన్న 540 క్వింటాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. సుమారు రూ.6 లక్షల విలువైన ఈ బియ్యం ఖమ్మం నుంచి కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి తరలించేందుకు సిద్ధంగా ఉంచారని అధికారులు తెలిపారు.

## ఖమ్మం నుండి కరీంనగర్ వరకు

# బియ్యం స్కామ్

## ఖమ్మంలో భారీ అక్రమ రవాణా గుట్టురట్టు!

- 540 క్వింటాల రేషన్ బియ్యం స్వాధీనం ..వెనుక ఉన్న ముఠా ఎవరు?
- రెండు లారీలను పట్టుకుని, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న అధికారులు
- కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి తరలింపు
- జిల్లా నుంచి సేకరించిన రేషన్ బియ్యం
- ఆసక్తికర విషయాలు వెల్లడించిన లారీ డ్రైవర్లు



**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామ సమీపంలో అక్రమ రేషన్ బియ్యం రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడిలో రెండు లారీలను స్వాధీనం చేసుకొని, అందులో ఉన్న 540 క్వింటాల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. సుమారు రూ.6 లక్షల విలువైన ఈ బియ్యం ఖమ్మం నుంచి కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి తరలించేందుకు సిద్ధంగా ఉంచారని అధికారులు తెలిపారు.

### లారీ డ్రైవర్ల విచారణ - కీలక అంచనాలు

లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుండి కీలకమైన వివరాలు రాబట్టారు. వీరు కేవలం బియ్యం తరలింపునకు మాత్రమే పనికి వచ్చే వ్యక్తులుగా వ్యవహరిస్తున్నారని, అసలు సూత్రధారులు ముఠాలో ఉన్న వారేనని అనుమానిస్తున్నారు. తమకు కేవలం రవాణా పనికే దారులు సెట్ చేసి, ఎక్కడ కూడా ప్రశ్నించకుండా వెళ్లేలా చేయడమే తమ బాధ్యతగా ఉన్నట్లు డ్రైవర్లు వెల్లడించారు.

### రేషన్ మాఫియా - బలమైన నెట్వర్క్ ఉన్నట్లేనా?

ఇది సాధారణ అక్రమ రవాణా వ్యవహారం కాదని, పెద్ద స్థాయి ముఠా వ్యవస్థ ఉన్నట్లు పోలీసుల అనుమానం. వైరా నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ఖమ్మం తరలించి, అక్కడినుంచి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్న ముఠా ఉన్నట్లు అధికారులకు సమాచారం అందింది. మునుపటి ఘటనలలోనూ ఇలాంటి స్కామ్‌లు బయటపడినప్పటికీ, ఇప్పటికీ వీటి అడ్డుకట్టకు సరైన చర్యలు తీసుకోలేదని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

### ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం

ప్రభుత్వం పేదల కోసం ఉచిత రేషన్ అందజేస్తున్నప్పటికీ, అది అసలు లబ్ధిదారులకు చేరకుండా అక్రమ వ్యాపారిగా మారిపోతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. రేషన్ షాపుల నుంచి బియ్యం కొందరు దళారుల చేతుల్లోకి వెళ్లి, అటుపై వ్యాపార వస్తువుగా మారుతోంది. ఇలా జరగడం వల్ల ప్రభుత్వానికి భారీగా నష్టం వాటిల్లుతోంది. ఖమ్మం జిల్లాలో జరిగిన ఈ అక్రమ రవాణా వ్యవహారం పై సమగ్ర దర్యాప్తు జరిపితే, ఇంకా ఎన్నో నిజాలు వెలుగులోకి రావచ్చు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి అక్రమ రవాణా జరుగుతోందా? ఇందులో పాలుపంచుకుంటున్న అధికారులు, రాజకీయ నాయకులు ఎవరు? అనే అంశాలపై దర్యాప్తు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది. ఖమ్మం జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం పెద్ద ముఠా వ్యవస్థకు అద్దం పడుతోంది. దీనికి అసలు నిందితులు ఎవరనే విషయం త్వరలోనే బయటపడే అవకాశముంది. ప్రజలకు చేరాల్సిన రేషన్ బియ్యం మాఫియా గుంపుల చేతుల్లోకి వెళ్లకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు మరింత కఠిన చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఉంది.

### అధికారుల ప్రమేయం ఉందా?

ఈ రవాణా వ్యవస్థ కేవలం చిన్నస్థాయి దళారుల ముఠాతో నడుస్తుందని నమ్మడం కష్టం. దీనిలో అధికారుల సహకారం ఉందా? అన్న అనుమానాలు వస్తున్నాయి. రేషన్ డిపోల నుండి బియ్యం బయటకు రావడం, లారీలు ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు సాగడం, వీటి వెనుక ఉన్న మద్దతుదారులు ఎవరనే కోణంలో దర్యాప్తు సాగుతోంది.

### దళారుల వ్యవస్థపై కఠిన చర్యలు అవసరం

ఈ అక్రమ రవాణా వ్యవస్థను అంతమొందించాలంటే కఠిన చట్టాలను అమలు చేయాలి. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై పీడీ యాక్ట్ వంటి చర్యలు తీసుకుని, ముఠాలను మూసివేయాలి. అలాగే, రేషన్ షాపుల నుండి డిపోల వరకు సరఫరా వ్యవస్థపై నిఘా పెంచాలి.



# బుల్లెట్‌పై వెళ్తూ.. పంటలను చూస్తూ..

## ఎండిన పంటలను పరిశీలించిన కలెక్టర్ ముజ్మిలిఖాన్..

- రైతుల పంటలు కాపాడేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశం
- గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండావన్న కలెక్టర్
- రైతులకు వాస్తవ పరిస్థితులపై సమగ్ర సమాచారం తెలియజేయాలి
- సారునీరు వృధా కాకుండా అధికారులు సమన్వయంతో చివరి ఆయకట్టు వరకు నీటి నిర్వహణ చేపట్టాలి
- పాలేరు రిజర్వాయర్ సందర్శించి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి 13, మహా:** ఆయనోక కలెక్టర్.. నిత్యం కార్లలో తిరగాల్సిన కలెక్టర్.. ఇటీవలే విన్నూత్నంగా పర్యటిస్తున్నారు.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.. నేలపై కుర్చుంటున్నారు..నడిచి వెళ్తున్నారు.. మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్నారు.. ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నారు. ప్రజలతో కలిసి తిరుగుతున్నారు.. వారితో మాట్లాడుతున్నారు. రైతుల కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు..ఆయన ఎవరో కాదు మన జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్.. చివరి అయకట్టు వరకు సాగునీరు అందే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు కలిసికట్టుగా రైతుల పంటలను కాపాడేందుకు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా పాలేరు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి సందర్శించి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం, వాటర్ ఇన్ ఫ్లో లెవల్స్, సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు వదులుతున్న జలాల అవుట్ ఫ్లోను పరిశీలించారు. జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం సమస్యలు ఉంటే, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆనతరం కలెక్టర్ తల్లంపాడు గ్రామంలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. సాగునీరు కష్టాలు ఏమైనా ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. తల్లంపాడు కాల్వగట్టు నుండి యడవల్లి గ్రామంలోని పోలాలను ప్రత్యేక్షంగా చూసేందుకు రైతు బైక్ పై ప్రయాణించి మిర్చి, మొక్కజొన్న, టమాటా పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెకర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పంట నష్టాన్ని తగ్గించాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. సాగర్ క్రింద పంటలు ఎండి పోవడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఆధిలారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. పంటల సంరక్షణకు సాగర్ జలాలు పాలేరు రిజర్వాయర్ నుండి సరఫరా జరుగుతుందని రైతులు ఎవరూ అందోళలన చెందవద్దని తెలిపారు. ప్రాజెక్ట నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ అదేశించారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి సరిత, అధికారులు, తదితరులు ఉన్నారు.



03
FOLLOW: @ANNTELUGU
14-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# ఉత్తర-దక్షిణ రైల్వే హబ్‌గా ఖమ్మం

రూ. 25.41 కోట్లతో స్టేషన్ అభివృద్ధి

అమృత్ భారత్ ప్రాజెక్ట్ కింద మ్మం స్టేషన్

ప్రపంచ స్థాయి వసతులతో ఖమ్మం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం

మరో కొద్ది నెలల్లో పూర్తి కాబోయే స్టేషన్ అభివృద్ధి పనులు

రాష్ట్రంలోని 40 ప్రధాన స్టేషన్ల అభివృద్ధికి రూ. 2,737 కోట్ల భారీ నిధులు

## ఖమ్మం రైల్వే ఆధునీకరణ.. ప్రయాణికులకు కొత్త హంగులు

**ఖమ్మం - మహా:** భారతీయ రైల్వేను ఆధునికీకరించి ప్రయాణికులకు విశ్వస్థాయి వసతులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద, తెలంగాణలోని 40 ప్రధాన స్టేషన్ల అభివృద్ధికి రూ. 2,737 కోట్ల భారీ నిధులు మంజూరు చేయబడాయి. ఇందులో భాగంగా ఖమ్మం రైల్వే స్టేషన్ పునరుద్ధరణకు రూ. 25.41 కోట్ల వ్యయం కేటాయించబడింది. 2023 ఆగస్టు మరియు 2024 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకానికి శంకుస్థాపన చేయడంతో పనులు మరింత వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్ ప్రాంతంలో రైల్వే రద్దీని తగ్గించేందుకు చర్లపల్లి స్టేషన్‌ను ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తున్నారు.

### చరిత్ర నుంచి ఆధునికత వైపు

ఖమ్మం రైల్వే స్టేషన్ 19వ శతాబ్దంలో నిజాం ప్రభుత్వ హయాంలో స్థాపించబడింది. ఇది హైదరాబాద్-విజయవాడ మార్గాన్ని అనుసంధానించేందుకు నిర్మించబడింది. బ్రిటిష్ యుగంలో ఖనిజ సంపద రవాణా కేంద్రంగా కీలకపాత్ర పోషించింది. ముఖ్యంగా, బొగ్గు, సిమెంట్, ఇనుము, కాగిత పరిశ్రమలకు ప్రధాన సరఫరా మార్గంగా నిలిచింది.
ప్రస్తుతం ఖమ్మం స్టేషన్ ఢిల్లీ-చెన్నై, హైదరాబాద్-విజయవాడ రైల్వే మార్గాలకు ముఖ్యమైన కలయిక ప్రాంతంగా ఉంది. రోజుకు సుమారు 12,988 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న ఈ స్టేషన్, సంవత్సరానికి రూ. 29.64 కోట్ల ఆదాయం ఆర్జిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ అభివృద్ధి పనులు పూర్తయితే, ఇది దక్షిణ భారత రైల్వే కనెక్టివిటీలో మరింత ప్రాముఖ్యతను దక్కించుకోనుంది.

### ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరిచేందుకు పలు కీలక మార్పులు చేపడుతున్నారు. స్టేషన్ ముఖద్వారాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా రూపొందిస్తున్నారు. ప్రధాన ప్రవేశం వద్ద పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ పనులను విస్తరిస్తున్నారు. 12 మీటర్ల వెడల్పున్న పాదచారి వంతెన నిర్మాణంతో పాటు, ప్రయాణికుల సౌకర్యార్థం రెండు లిఫ్టులు, రెండు ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్లాట్‌ఫారమ్ విస్తరణ పనులతో పాటు, ప్రయాణికుల భద్రత కోసం అదనపు కప్పు నిర్మాణం చేపడుతున్నారు. ప్రయాణికుల నిరీక్షణ మందిరాలను విశాలంగా మారుస్తున్నారు. శౌచాలయాలను మెరుగుపరిచి, దివ్యాంగులకు ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. స్టేషన్ పరిసరాలను ఆకర్షణీయంగా మార్చేందుకు ల్యాండ్‌స్కేపింగ్, కళా ప్రతిబింబాలను ఏర్పాటు చేస్తున్నారు. రైలు సమాచార ప్రదర్శన కోసం డిజిటల్ సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు అమర్చుతున్నారు. ఈ పనుల్లో ఇప్పటివరకు 45 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను రాబోయే కొద్ది నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



### ఖమ్మం రైల్వే స్టేషన్ భవిష్యత్తు

పూర్తయిన తర్వాత ఖమ్మం రైల్వే స్టేషన్ ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సేవలను అందించనుంది. ఆధునిక సౌకర్యాలతో, ఇది తెలంగాణలో అత్యంత అభివృద్ధి చెందిన రైల్వే స్టేషన్లలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే, ఉత్తర మరియు దక్షిణ రైల్వే మార్గాల మధ్య కనెక్టివిటీ మెరుగు పడుతుంది. ఖమ్మం జిల్లా వాణిజ్య, పరిశ్రమల అభివృద్ధికి ఇది మరింత దోహదం చేయనుంది. ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునీకరణ ప్రయాణ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చనుంది. అభివృద్ధి పనులు పూర్తయి న తర్వాత, ఇది ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన, ఆధునిక సేవలను అందించనుంది. రాబోయే రోజుల్లో ఖమ్మం రైల్వే మార్పు దిశగా ముందడుగు వేస్తూ, దేశవ్యాప్తంగా ఒక కీలక రైల్వే కేంద్రంగా నిలువనుంది.

### పూర్తయిన నిర్మాణాలు

12 మీటర్ల వెడల్పున్న పాదచారి వంతెన నిర్మాణం పూర్తయింది. ప్రధాన వెయిటింగ్ హాల్ పూర్తయింది. రిటైర్ రూమ్ లలో ఫాల్స్ సీలింగ్, ఫ్లోరింగ్ పూర్తయింది. తాత్కాలిక టికెట్ కౌంటర్ ఏర్పాటు పూర్తయింది. లిఫ్టులు, ఎస్కలేటర్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. ఎసి లాంజ్ గోడల ప్లాస్టర్ పనులు జరుగుతున్నాయి. ప్లాట్‌ఫారమ్ పై రక్షణ కవచాల ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

# ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయాలు

## విద్యార్థులకు లభిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

### గ్రంథాలయాల సద్వినియోగంతో విజయం సాధించాలని కమిషనర్ అభిలాష్ అగస్త్య

**ఖమ్మం - మహా:** పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు మరింత అనుకూల వాతావరణాన్ని అందించేందుకు ఖమ్మం నగర పాలక సంస్థ కీలక చర్యలు తీసుకుంది. పురాతన మున్సిపల్ గ్రంథాలయాలను ఆధునిక సౌకర్యాలతో మెరుగుపరిచే దిశగా అడుగులు వేసింది. స్మార్ట్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రంథాలయాలను ఉద్యోగార్థుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది.

– భద్రతను పెంచిన మున్సిపల్ అధికారులు.

గ్రంథాలయాలను మరింత సురక్షితంగా మార్చేందుకు సీసీటీవీ కెమెరాలను అమర్చి మున్సిపల్ సిబ్బందిచే పర్యవేక్షణ చేపట్టారు. దీంతో విద్యార్థులు నిరభ్యంతరంగా చదువుకోగలగనున్నారు. గాంధీ లైబ్రరీ, జమలాపురం కేశవరావు లైబ్రరీ, మహిళా గ్రంథాలయాల అభివృద్ధి. ఈ మూడు ప్రధాన గ్రంథాలయాల్లోనూ సదుపాయాలను విస్తరించనున్నారు. ఇందులో బుక్ సెల్ఫ్, బాగ్ ర్యాక్స్, త్రాగునీటి సౌకర్యం, హైజినిక్ వాష్ రూమ్‌లు, హై-స్పీడ్ ఇంటర్నెట్ ఫెసిలిటీలు వంటి వసతులను కల్పిస్తున్నట్లు కమిషనర్ అభిలాష్ అగస్త్య వెల్లడించారు. ఈ అభివృద్ధితో ఖమ్మం పట్టణ విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం మరింత అనుకూల వాతావరణం అందుబాటులోకి రానుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని, తగిన కృషితో విజయాన్ని సాధించాలని విద్యార్థులను ఆకాంక్షించారు.



#### గ్రంథాలయాల ఆధునికీకరణ

ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాత మున్సిపల్ గ్రంథాలయాలను ఆధునికంగా మారుస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ మార్పుల ద్వారా విద్యార్థులు మరింత సౌలభ్యంగా చదువుకునే వాతావరణాన్ని పొందనున్నారని ఆయన తెలిపారు.

#### ఉద్యోగార్థులకు అదనపు వసతులు

గ్రంథాలయాలలో పోటీ పరీక్షల కోసం ఉపయోగపడే వివిధ రకాల పుస్తకాలు అందుబాటులోకి తెచ్చారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతల ప్రభావం తగ్గించేందుకు గ్రంథాలయాలలో ఎయిర్ కండీషనింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాక, నిత్యం సమాచారాన్ని పొందేందుకు అవసరమైన న్యూస్ పేపర్లు, ఇంటర్నెట్ కనెక్షన్ కూడా లభ్యం కానున్నాయి.

## కందుకూరులో శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

### ఒంగోలు జాతి ఎడ్లతో బండలాగుడు పోటీ



**వేంసూరు, మార్చ్ 13, మహా:** వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో గురువారం శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహెూత్సవం భక్తుల సందడిలో వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం కల్యాణ మహెూత్స వాన్ని ఘనంగా జరిపారు. ఈ వేడుకల సందర్భంగా ప్రముఖ జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల సత్యనారాయణ రెడ్డి (బుల్లిబాబు) జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈ ఒంగోలు జాతి వృషభ రాజముల బండలాగుడు పోటీ గ్రామస్థులనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా భారీ సంఖ్యలో ప్రజలను ఆకర్షించింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. దోమ ఆనంద్ బాబు, గొర్ల వెంకటప్ప రెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం


**ఖమ్మం అర్బన్, మార్చి 13,మహా:** ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు గత 40 రోజుల నుండి పేద ప్రజలకు నిత్యం అన్నదాన కార్యక్రమం ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో సుమారు రోజుకి 150 నుంచి 200 మందికి నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగంగా ఖమ్మం జిల్లా సెంటర్లోని ఇలా అన్నదానం చేయడం తన కర్తవ్యం అని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తాలూరి నారాయణరావు చల్లగొండ్ల నా రమేష్ , కొలికొండ మురళి, సంపత్ కుమార్, చింత నిప్పు నాగేశ్వరరావు నరసింహారావు చావా నరేందర్, బాబు తదితరులు పాల్గొన్నారు



## మందులు, శస్త్రచికిత్స సామగ్రి కొరకు టెండర్లు

### మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్

**ఖమ్మం, మార్చి 13:మహా:** ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మందులు, శస్త్రచికిత్స వినియోగ సామగ్రి, ప్రయోగశాల రసాయనాలు, కారకాలు, ఆర్థో ఇంప్లాంట్లు, క్యాత్-ల్యాబ్ ఇంప్లాంట్లు తదితర వైద్య సంబంధిత సామగ్రి కొనుగోలు కోసం రెండు సంవత్సరాల కాల పరిమితితో టెండర్లు కోరుతున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ ప్రకటించారు. టెండర్ల ప్రక్రియలో భాగంగా అర్హత గల ఏజెన్సీలు టెండర్ ఫారం పొందాలంటే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ పేరిట రూ. 10,000 విలువైన డిమాండ్ డ్రాఫ్ట్ లేదా బ్యాంకర్స్ చెక్ సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. టెండర్ ఫారాలను మార్చి 20లోగా కార్యాలయ పనివేళల్లో పొందాలి. పూర్తి చేసిన టెండర్ దరఖాస్తులను ఏప్రిల్ 11 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని తెలిపారు. టెండర్లకు సంబంధించిన మరింత సమాచారం కావాల్సిన వారు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి పరిపాలన విభాగాన్ని సంప్రదించవచ్చని మెడికల్ సూపరింటెండెంట్ సూచించారు. ఆసుపత్రి మెడికల్ సేవలకు అవసరమైన అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య సామగ్రి అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ టెండర్లు నిర్వహించబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ టెండర్ల ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆసుపత్రి యాజమాన్యం స్పష్టం చేసింది. సరఫరాదారులు, ఏజెన్సీలు ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ అత్యుత్తమ మెడికల్ సామగ్రిని అందించాల్సిన బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ టెండర్ల ద్వారా



అత్యాధునిక వైద్య పరికరాలు, మందులు, శస్త్రచికిత్సలలో ఉపయోగించే ఉపకరణాలు, ప్రయోగశాల రసాయనాలు తదితరాలు సమకూర్చడం ద్వారా రోగులకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకే ఈ టెండర్ ప్రక్రియ అనుసరించబడుతోంది.

## పెద్దవాగు ప్రాజెక్టు సందర్శించిన జలగం ప్రసాదరావు

అశ్వారావుపేట, మార్చి 13, మహా: గుమ్మడవల్లి పెద్దవాగు ప్రాజెక్టును గురువారం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు సందర్శించారు. గతేడాది ఆగస్టులో భారీ వరదల కారణంగా ఈ ప్రాజెక్టు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సమీపంలోని గంగానమ్మ ఆలయం ప్రాంగణంలో స్థానిక రైతులతో సమావేశమైన జలగం ప్రసాదరావు, ప్రాజెక్టు పునరుద్ధరణపై చర్చించారు. ఈ నెల 17న కేంద్ర కమిటీ సభ్యుడు హుస్సేన్ నాయక్ ప్రాజెక్టును పరిశీలించనున్నారని ఆయన వెల్లడించారు.



# విద్యుత్ సేవల్లో డిజిటల్ విప్లవం

## టీజీ యెన్పీడీసీఎల్ యాప్ తో వినియోగదారులకు కొత్త సేవలు

సెల్ఫ్ రీడింగ్, వేగవంతమైన బిల్లింగ్ సేవలు

కొత్త కనెక్షన్లు, ఆధార్ లింకింగ్ మరింత సులభం

అందుబాటులోకి భద్రత, విద్యుత్ పొదుపు మార్గదర్శకాలు

### ఇకపై మొబైల్‌లోనే అన్ని విద్యుత్ సేవలు

**ఖమ్మం - మహా:** సాంకేతికత ఆధారంగా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కొత్త యాప్‌ను రూపొందించింది. విద్యుత్ సేవలను సులభతరం చేయడానికి అత్యాధునిక సదుపాయాలతో ఈ యాప్‌ను అభివృద్ధి చేశామని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి వెల్లడించారు. ఇరవై విభిన్న ఫీచర్లతో రూపొందించిన ఈ యాప్ వినియోగదారుల అవసరాలను తీర్చడానికి సమర్థవంతమైన హంగులతో అందుబాటులోకి వచ్చింది.



### విద్యుత్ సేవల్లో డిజిటల్ విప్లవం

ఎప్పుడెప్పుడో కార్యాలయాలను చుట్టే వినియోగదారులకు ఇకపై అన్ని సేవలు తాము ఉన్నచోటే, కేవలం మొబైల్ ద్వారా పొందే అవకాశం కల్పిస్తూ ఈ యాప్ రూపొందించారు. ఫిర్యాదుల నమోదుముచ్చటగా మూడు మార్గాల్లో %-% కొత్త ఫిర్యాదు, స్టేటస్ చెకింగ్, రీఓపెన్ ఫిర్యాదు %-% అందుబాటులో ఉంది. వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సంబంధిత సమస్యలను మొబైల్‌లోనే నేరుగా ఫిర్యాదు చేసి, వాటి పరిష్కారాన్ని వెంటనే ట్రాక్ చేసుకునే వెసులుబాటు కల్పించారు

### సాంకేతికత, వేగం, పారదర్శకత


రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ విభాగంలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు ఎదురైతే, వినియోగదారులు తమ ఫోన్ కెమెరాతో ఫోటో తీసి జి పి ఎస్ లొకేషన్‌తో పాటు అప్లోడ్ చేయవచ్చు. సంబంధిత అధికారి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు. ఇకపై విద్యుత్ క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే అవాంతరాలకు తక్షణమే పరిష్కారం లభించేలా ఈ యాప్ పనిచేస్తుంది . సెల్ఫ్ రీడింగ్ సేవ ద్వారా వినియోగదారులు తమ విద్యుత్ మీటర్ రీడింగ్‌ను స్వయంగా నమోదు చేసుకోవచ్చు. దీని వల్ల విద్యుత్ బిల్లింగ్‌లో పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులపై అనవసర భారం తగ్గుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

### ఆధునికమైన చెల్లింపు విధానం

పే బిల్స్ విభాగంలో వినియోగదారులు సేవా నంబర్ నమోదు చేసి కేవలం రెండు నిమిషాల్లో విద్యుత్ బిల్లులను సులభంగా చెల్లించుకోవచ్చు. ఆన్‌లైన్ బిల్లింగ్ వ్యవస్థతో ఇప్పటి వరకు ఎదురైన విధానపరమైన సమస్యలు తొలగిపోతాయని, సకాలంలో బిల్లుల చెల్లింపు మరింత సులభతరమవుతుందని అధికారులు తెలిపారు. గత చెల్లింపులను తెలుసుకునేందుకు బిల్ హిస్టరీ, ఆన్‌లైన్ పేమెంట్ హిస్టరీ విభాగాలు ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చాయి

### కొత్త కనెక్షన్లు, ఆధార్ లింకింగ్

కొత్త కనెక్షన్ పొందేందుకు అవసరమైన అన్ని విధానాలను యాప్‌లో పొందుపరిచారు. కొత్త కనెక్షన్ దరఖాస్తు స్థితిని ట్రాక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఇకపై ఆధార్, మొబైల్ నంబర్లను లింక్ చేసుకోవడం ద్వారా వినియోగదారులకు విద్యుత్ బిల్లుల సమాచారం నేరుగా వారి మొబైల్‌కు రానుంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యుత్ సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి రానున్నాయి.




### విద్యుత్ వినియోగానికి మార్గదర్శకాలు

ఈ యాప్‌లో పవర్ కంజంప్షన్ గైడ్‌లైన్స్, టారిఫ్ వివరాలు, ఎనర్జీ సేవింగ్ టిప్స్ అందుబాటులో ఉన్నాయి. విద్యుత్ ఉపకరణాలను ఎలా ఉపయోగించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, విద్యుత్ వినియోగాన్ని ఎలా తగ్గించుకోవచ్చో తెలియజేస్తుంది. విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు సేఫ్టీ టిప్స్ విభాగాన్ని కూడా యాప్‌లో జోడించారు.

### సేవలను మెరుగుపరిచేందుకు వినియోగదారుల అభిప్రాయాలు

ఫీడ్‌బ్యాక్ విభాగంలో వినియోగదారులు తమ అభిప్రాయాలను పంపించేందుకు అవకాశం కల్పించారు. ఈ సలహాలను పరిగణనలోకి తీసుకుని సేవలను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. 24/7 సేవల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్లు %- 18004250028, 1912 -% అందుబాటులో ఉంటాయి ఈ యాప్ వినియోగదారులకు సమయం ఆదా చేసేలా, వేగవంతమైన సేవలను అందించేలా, పూర్తి పారదర్శకతతో రూపొందించబడింది. ప్రతి వినియోగదారుడు మొబైల్‌లో టీజీ ఎంపీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని, తద్వారా విద్యుత్ శాఖ అభివృద్ధిలో భాగస్వామిగా మారాలని అధికారులు కోరారు

## ఆర్‌టీసి సమస్యలు ఉంటే తెలపండి

### నేడు డయల్ యువర్ డిఎం



**మహా భద్రాచలం:** భద్రాచలం ఆర్ టీ సి డిపోకి సంబంధించి ఏ సమస్యలు, సలహాలు ఉన్నా తెలపాలని డిపో మేనేజర్ తిరుపతి కోరారు. ప్రజల సౌకర్యం కొరకు శుక్రవారం ఉదయం 11 గంటలనుండి 12 గంటల వరకూ ప్రజలు 9959225960 నెంబర్ కి కాల్ చేసి సమస్యలు తో పాటు సలహాలు తెలపవచ్చని ఆయన కోరారు.

## అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ దినోత్సవం



**అశ్వారావుపేట, మార్చి 13, మహా:** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురు వారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి డయాలసిస్ కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా, అదే కేంద్రంలో చికిత్స పొందుతున్న కిడ్నీ రోగి సుమన్ పుట్టిన రోజు కావడంతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ వైద్యులు నికేష్ కుమార్, హర్షియా, డయాలసిస్ సెంటర్ మేనేజర్ సలోమి రాణి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు



**నేలకొండపల్లి, మార్చి 13 మహా:** ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించే వరకు ఉద్యమం ఆగదని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు గుండెపొంగు శ్రీకాంత్ సూచించారు. మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలలో భాగంగా గురువారం దీక్ష శిభిరం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యే వరకు గ్రూపు 1,2,3 పరీక్షా ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం ఉద్యమాలు మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ తోళ్ల సురేష్, అధ్యక్షుడు మాదాసు వెంకన్న. తోళ్ల వెంకన్న. వడ్లమూడి ప్రసాద్, గోపి, వివిధ సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట, మార్చి 13, మహా:** తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం అశ్వారావుపేట బస్ స్టాండ్ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్, తాడేపల్లి రవి, పేరాయిగూడెం పార్టీ అధ్యక్షుడు చిప్పనపల్లి బజారయ్య, యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి మోహన్, కలకోటి సత్యనారాయణ, సోమాని రమేష్, నక్కా రాంబాబు, అరేపల్లి గోవింద్, వెంకటేష్, తగరం హరికృష్ణ, హుస్సేన్, చరణ్, కోటి, కృష్ణ, నాగు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
14-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# పీఎం కిసాన్ లింక్ ఓపెన్ చేస్తే పైసల్ పట్

**ఖాతా నుంచి రూ.3.50 లక్షలు కట్.. బాధితుడు పుసులూరి ఉపేందర్ చౌదరి భావోద్వేగం**

కూసుమంచి మార్చి 13, మహా: సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా మూడు రోజుల క్రితం పీఎం కిసాన్ లింకు రావడం జరిగింది. కిసాన్ రుణం రావడం లేదని ఓపెన్ చేసాడు.సోమవారం సాయంత్రం రెండు లక్షల రూపాయలు మంగళవారం ఉదయం ఒక లక్ష ఏభై వేల రూపాయలు మొత్తం... మూడు లక్షల యాభై వేల రూపాయలు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా నుండి డబ్బులు మాయం అయినట్టు గమనించాడు. వివరాల్లోకి వెళితే కూసుమంచి మండల కేంద్రానికి చెందిన పుసులూరి ఉపేందర్ చౌదరి, వరి కోత మిషన్ల ఏజెంట్ ఉపేందర్ చౌదరి, మంగళవారం ఉదయం చెన్నైలోని ఉన్న వరి కోత మిషన్ల యజమానులకు అడ్వాన్సు రూపేన కొంత రుణాన్ని చెల్లిద్దామని ఫోన్ పేలో బ్యాలెన్స్ చూసుకొనగా.. ఉదయం బ్యాంకు ఖాతా ఖాళీ అయినది వెంటనే ఖమ్మంలోని సైబర్ క్రైమ్ పోలీస్ లను సంప్రదించి/ సమాచారం అందించాడు. వారు సాంకేతిక పరిజ్ఞానంతో పరిశీలించి సైబర్ నేరగాళ్లు పంపిన పీఎం కిసాన్ లింకు పిడిఎఫ్ రూపంలో ఓపెన్ చేయడం వలన మీ ఖాతా నుండి డబ్బులు కట్టయ్యాయని వివరణ ఇచ్చారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అకౌంట్ లో ఉన్న డబ్బులు వరి కోత మిషన్ల కొరకు అడ్వాన్సుగా పేమెంట్ చెల్లించాలని బ్యాంకులో ఉంచుకొని ఇలా జరిగిందని లబోదిబోమని బోరున విలపిస్తున్నాడు. దీనిపై మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి, మాట్లాడుతూ ఇటువంటి లింక్స్ వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని లేదంటే మీ సేవలో గాని మాకు డేటా వచ్చినప్పుడు మేమే చెప్తామని వివరణ ఇచ్చారు.వాట్సప్ మాధ్యమాల ద్వారా వచ్చే లింకులను ఓపెన్ చేయెద్దని పదేపదే కేంద్ర ప్రభుత్వం మొబైల్ లో డైలర్ టోన్ సమాచారం అందిస్తున్నారాని.రైతులు ఎటువంటి లింకులు ఓపెన్ చేసి మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏఐ విద్య అమలు

నేలకొండపల్లి, మార్చి 13 మహా : జిల్లాలో వచ్చే ఆకడమిక్ నుంచి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విద్య ను అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర్ శర్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న కుత్రిమ విద్య ను పరిశీలించారు. విద్యార్థుల సామార్థ్యం ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు...జిల్లాలో ప్రయోగత్మకంగా ఏడు పాఠశాలలో ఏఐ విద్య ను ప్రారంభించినట్లు



తెలిపారు. పాఠశాలలకు, కంప్యూటర్లు, ఇంటర్ నెట్, విద్యార్థులకు హెడ్సెట్ లను ఉచితంగా అందించి విద్యను నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్య ను పేరెంట్స్, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అందరికి విద్య అందించాలనే లక్ష్యంతో విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణి, జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ఖాన్ లు సూచనలతో విద్య ను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు జిల్లా వచ్చే జూన్ నుంచి అన్ని పాఠశాలలో విద్యకు శ్రీకారం చుట్టేందుకు వేసవిలోనే తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గౌర్నమెంట్ ఎగ్జామ్స్ గోపగాని రమేష్, మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు, సింగారెడ్డిపాలెం ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పాలేరు జలాశయంను పరిశీలించిన కలెక్టర్

కూసుమంచి, మార్చి 13,మహా: ఖమ్మం జిల్లాకే తలమానకమైన పాలేరు జలాశయంను జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ గురువారం అకస్మీకంగా పరిశీలించారు. వేసవి సమయంలో తాగు, సాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటం వల్ల జిల్లా కలెక్టర్ పాలేరు జలాశయం ను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. రానున్న వేసవిలో సాగు తాగు నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశించారు. సందర్భంగా ఇరిగేషన్, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి సాగు తాగునీటిపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్న ప్రాంతంలో వెంటనే అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను నివారించాలని సూచించారు. సాగునీరు వారబంది లెక్క ప్రకారం నీటిని ఇస్తుండటంతో రైతులకు తమ పంటలకు నీరు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు ఆగుతాయో తెలియక రోడ్డు ఎక్కుతారని, అలాంటి పరిస్థితి రాకుండా రైతులకు, ప్రజలకు నీటి విడుదల పై ముందస్తు సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ, ఏఈఓ, రెవిన్యూ ఉద్యోగులు సమన్వయంతో కమిటీలు వేసి రైతులకు ఇప్పటికప్పుడు వారబంది సమాచారం ఇవ్వటం వల్ల సమస్యలు రావని అన్నారు. వారిపై తహసిల్దార్, వ్యవసాయ శాఖ, అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రతివారం ప్రజావాణి కార్యక్రమం జరిగేటప్పుడు కొంత సమయం సమీక్ష జరపాలని సూచించారు. అంతేకాక ఎక్కడైనా రైతులు చివరి వరికి నీరు రాకుండా ట్యాంపరింగ్ జరిగితే అటువంటివారిని ఉపేక్షించేది లేదని పోలీసువారికి సమాచారం ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా సాగునీటిని అందించడమే లక్ష్యంగా నీటి విడుదల చేయాలని, అందుకు మూడు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ రత్నకుమారి, తహసీల్దార్ కరుణశ్రీ, వ్యవసాయ శాఖ ఏడీఏ సరితా, ఏవో వాణి, అధికారులు హాజరైయ్యారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపొద్దు

మహా భద్రాచలం: పార్లమెంట్ సమావేశంలో ఎంపీ డి.కే అరుణ బోయ వాల్మీకిలను తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలోకి కలపాలని మాట్లాడడాన్ని నిరసిస్తూ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన తెలిపి ఎంపీ డి.కే అరుణ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. అనంతరం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన సమావేశలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ, వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని లేదంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు అందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు., ఇప్పటికే ఉన్న ఆదివాసీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ఉద్యోగ ఉపాధి ఇవ్వక అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మళ్లీ ఓ కొత్త కులాలను వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలిపితే ఆదివాశీలు నష్టపోతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, తుష్టి సుబ్బారావు, కుంజా విజయ, రవ్వ సారిక, మడకం జోగారావు, కొర్స రవి,కె. చంద్ర ప్రసాద్, కోడి నాగేంద్ర, ఎస్ దేవరాజ్, మనోజ్ కుమార్, నందకిషోర్, జి. పండు తదితరులు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యల హామీ

**ఖమ్మం, మార్చి 13, మహా:** ఖమ్మం నగరంలో మౌలిక సదుపాయాల పరిస్థితిని సమీక్షించేందుకు మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కమిషనర్ డివిజన్‌లోని ప్రాథమిక , ఉన్నత పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు సందర్శించి, విద్యార్థుల సౌకర్యాలను పరిశీలించారు. ప్రత్యేకంగా, స్కూళ్లలో డైనింగ్ టేబుల్స్, కుర్చీలు, డిజిటల్ బోర్డులు లేకపోవడం వంటి సమస్యలపై ఆయన దృష్టి సారించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాక, డివిజన్‌లోని డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, లోపభూయిష్టమైన ప్రదేశాలను పరిశీలించిన కమిషనర్, వెంటనే వీటి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ముస్తఫా,రఫీదా బేగం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవుళ్ల ప్రసాద్, డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్, వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్, తదితర స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ చేయూత

**ఖమ్మం అర్బన్ ,మార్చి 13, మహా:** టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు చేయూతనిస్తోంది. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుంటోంది. దీనిలో భాగంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వెలుగు దినపత్రిక రిపోర్టర్ తిరుపతిని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు తన ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన జర్నలిస్టు షేక్ రంజాన్ కుటుంబ సభ్యులను కూడా వారి స్వగ్రామానికి వెళ్లి పలుకరించారు. ఇద్దరు జర్నలిస్టుల కుటుంబాలకు కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎలాంటి విపత్కర పరిస్థితులున్నా...ఆరోగ్య సమస్యలున్నా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సయ్యద్ ఖదీర్ (వి6), దువ్వా సాగర్ (దిశ), కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ( నవతెలంగాణ) తిరుపతి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి భరోసా ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అకాల మృతి చెందిన జర్నలిస్టు రంజాన్ కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని ఫెడరేషన్ నేతలు హామీ ఇచ్చారు. రంజాన్ భార్య నసీమా, పిల్లలను పరామర్శించారు. కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన రంజాన్ ఖమ్మంలో ఛానల్ లో విధులు నిర్వహించేవారు. మూడు నెలల క్రితం ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతున్న దృష్ట్యా ఆ కుటుంబం ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఇంటికి వెళ్లి పరామర్శించారు. నిత్యావసర సరుకులు అందించారు. రంజాన్ పండుగ నేపథ్యంలో కొత్త దుస్తుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ నేత ఖదీర్ చిరు ఆర్థిక సహాయం చేశారు. ఇరు కుటుంబాలను పరామర్శించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, మానుకొండ రవి కిరణ్( హెచ్ఎంటీవీ), కూరాకుల గోపి( జనం సాక్షి ), వెగినాటి మాధవరావు ( మనమే సాక్ష్యం), షేక్ సుభాన్ ( జనం సాక్షి), కొత్తా యాకేష్( జీ న్యూస్), కొమిరె వెంకటేశ్వర్లు ( వి5), షేక్ జానీ పాషా ( రూలింగ్ వన్), గరిడేపల్లి వెంకటేశ్వర్లు ( నవతెలంగాణ), తదితరులు ఉన్నారు.






# సర్పంచ్ ఎన్నికల జాప్యంతో గ్రామాల్లో పాలన కుంటుపాటు

## గ్రామాల అభివృద్ధికి బ్రేక్ - ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

- సర్పంచ్ ఎన్నికలపై ఇంకెన్నాళ్ళు మౌనం..?
- సర్పంచ్ ఎన్నికల జాప్యంతో గ్రామాలలో పాలన అస్తవ్యస్తం
- ఇంకెన్నాళ్ళు కాలయాపన చేస్తారంటూ ప్రజలు ఆగ్రహం
- ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

**నేలకొండపల్లి, మార్చి 13 మహా:** తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల జాప్యం కారణంగా గ్రామాల్లో పాలన పూర్తిగా కుంటుపడింది. గత సంవత్సరం స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినప్పటికీ, ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోంది. పాలనలో శూన్యత ఏర్పడటంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు తీవ్రరూపం దాల్చాయి.

### అధికార పాలనకు గండిపాటు

సర్పంచ్‌లు పదవీ విరమణ చేయడంతో గ్రామాల పరిపాలనపై అధికార శూన్యత నెలకొంది. గ్రామ పంచాయతీల నిర్వహణ ప్రభుత్వ అధికారులపై భారం పడటంతో, ప్రజలు తమ సమస్యలపై ఎవరి సహాయాన్ని ఆశ్రయించాలో తెలియని స్థితి నెలకొంది. చిన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రెవెన్యూ అధికారులు, ఎమ్మెల్యేలను సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### గ్రామాల్లో అభివృద్ధి పనులకు బ్రేక్

సర్పంచ్ ఎన్నికల జాప్యం వల్ల గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. రోడ్లు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు వంటి మౌలిక వసతుల కల్పన పూర్తిగా ఆగిపోయింది. నిధుల కేటాయింపు జరగకపోవడం, ఆమోదిత ప్రణాళికలు నిలిచిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు.

### పెరుగుతున్న అసంతృప్తి

సర్పంచ్ లేకుండా గ్రామ పంచాయతీని నడిపించడంలో ప్రభుత్వ విధానం పై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి సంబంధిత అధికారుల వద్దకు వెళ్లినప్పటికీ, సత్వర స్పందన లేకపోవడం, సమస్యలు పరిష్కారమవకుండా ఉండటం ప్రజలను నిరాశకు గురిచేస్తోంది.

### సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం జాప్యం ఎందుకు?

సర్పంచ్ పదవీకాలం ముగిసినప్పటి నుంచి ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టు పలు మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ జాప్యం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి అనుకూలంగా మారే పరిస్థితులు వచ్చే వరకు ఎన్నికలను ఆలస్యం చేస్తున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

### ప్రతిపక్షాల విమర్శలు

సర్పంచ్ ఎన్నికల జాప్యంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడు తున్నాయి. ప్రజా పాలనలో స్థిరత్వం లేకుండా గ్రామాల్లో సంక్షోభం నెలకొన్నప్పటికీ, ప్రభుత్వం ఎన్నికల నిర్వహణను కావా లనే ఆలస్యం చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రజా స్వామిక వ్యవస్థపై ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, వెంటనే ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

### పరిష్కారం ఎప్పుడు?

**ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోకపోతే గ్రామాల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది. గ్రామాల అభివృద్ధిని పునరుద్ధరించేందుకు, ప్రజాస్వామ్య బలోపేతానికి సర్పంచ్ ఎన్నికలు అత్యవసరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, గ్రామ పాలనను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, అసమ్మతి భవిష్యత్తులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.**


# విధులంటే ఇంతా నిర్లక్ష్యమా..?



**కూసుమంచి, మార్చి, 13,మహా:** అనునిత్యం అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు.. ఆఫీసుల్లోనే చిల్లర పనులు చేస్తున్నారు.. ప్రజలకు సేవలందిస్తూ ప్రజా సేవకులుగా గుర్తింపు పొందుతూ పలువురికి ఆదర్శంగా నిలవాల్సిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందుకు నిదర్శనమే ఈ సంఘటన.. కూసుమంచి మండలంలోని 41 పంచాయతీలకు అగ్నిప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అగ్ని ప్రమాదాలు,విపత్తులు సంభవిస్తే వెంటనే స్పందించే విధంగా ఫైర్ స్టేషన్ కు సిబ్బందిని కేటాయించారు. వారి చేసే ఉద్యోగం నిత్యం అప్రమత్తంగా ఉండటం.. ఫైర్ కాల్ రాగానే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి నిమిషాల వ్యవధిలో వెళ్ళడం.. ఏ ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా స్పందించడం జరుగుతుంది. కానీ అప్రమత్తంగా ఉండాల్సిన ఫైర్ సిబ్బంది రాత్రి 7 గంటలు దాటితే సర్వీస్ దుస్తులు తీసేసి లో దుస్తులు వేసుకొని నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లాల్సిన సిబ్బంది తాత్సారం చేస్తున్నారు.అప్పటికప్పుడు తయారై వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక వారి స్టేషన్ లో అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సెల్ ఫోన్ లో బాతకాహానిలు,రీల్స్ చూస్తూ టైం పాస్ చేస్తున్నారు. దీనిపై అగ్నిమాపక శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాట గా మరిందనేది జగమెరిగిన సత్యం. ఇటీవల జరిగిన పలు అగ్ని ప్రమాదాల్లో సహితం పూర్తిగా దహనమైన తర్వాత ఫైర్ ఇంజన్ వెళ్లినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 13 మహా:** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు.





## మోడీ పాలనలో రాజ్యంగ సంస్థల నిర్వీర్యం



**కారేపల్లి, మహా:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, మాటల గారడీతో పాలన సాగిస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు. చీమలపాడు సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు నాగయ్య సంస్మరణ సభ మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది. నాగయ్య స్థూపాన్ని పి.సోమయ్య, జెండాను పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో పి సోమయ్య మాట్లాడుతూ కేంద్రం లోని మోడి ప్రభుత్వం కులమత ఉన్మాద చర్యలతో ప్రజలను విభజించి పాలన సాగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను ఏమార్చి రాజ్యాంగ విరుద్ధంగా పాలన సాగిస్తుందన్నారు. పేదల బాధలు తీర్చటానికి పోరాడేది ఎర్రజెండా అని ఆ ఎర్ర జెండా కోసం తమ జీవితాలను అర్పించిన వీరులు ఆదర్శ జీవితం మార్గదర్శకమని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక కర్షక పేదలకు ఏకైక సిద్ధాంతం మార్క్సిజమని పేదల సమస్యల పరిష్కారానికి అదే ఆయుధమన్నారు. వ్యవసాయ కార్మికులు ,రైతులు ,గిరిజన, గిరిజనేతర పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల్లో ఎరిపోతు నాగయ్య ముందుండి పోరాడారని గుర్తు చేశారు. పార్టీని శత్రువు దాడుల నుండి కాపాడడంలో నిర్బంధాలను తట్టుకొని రక్షణ కవచంగా నిలబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, సూరభాక ధనమ్మ, వల్లబోయిన కొండలరావు ,కల్తీ రామచంద్రయ్య, మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య ,కరపటి సీతారాములు, కరపటి రాంబాయి, రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, రేమల్ల వీరస్వామి ,భానోత్ కిషన్, రాచర్ల రణధీర్, బాదావత్ శ్రీను, బచ్చల బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మంపేట పాఠశాలలో హెూళీ సందడి



**తిమ్మంపేట, మార్చి 13, మహా:** హెూలీ పండుగను పురస్కరించుకుని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ముందస్తు సంబురాలు జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు బి. శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు పరస్పరం రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ రంగురంగులుగా మారిపోయి సప్తవర్ణ శోభను సంతరించుకుంది. విద్యార్థుల మధ్య స్నేహభావం, అనురాగాన్ని పెంపొందించడానికి హెూలీ పండుగ దోహదపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. నిర్మల, సురేష్, ప్రశాంత్, ముత్తేశ్వరరావు పాల్గొన్నారు.

# పాడితో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి.




**నేలకొండపల్లి, మార్చి 13వ మహా:** జిల్లాలోని రైతాంగం పాడి తో ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్. రూప్కుమార్ సూచించారు. గురువారం మండలం లోని కట్టుకాచారం లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, గోపాలమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరం ను ప్రారంభించారు. ఈ శిభిరంలో వివిధ పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 15 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. 45 దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మేలు జాతి గేదెల ద్వారా పాల దిగుబడి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు శంకరయ్య, యం.వెంకటేశ్వరరావు, రామారావు, గోపాలమిత్రలు బోయపాటి నారాయణ, నాగేశ్వరరావు, వెంకట్రావ్, నరసింగరావు, తాజాపాషా, నాగరాజు, పాండురంగయ్య పాల్గొన్నారు.

# హెూలీ సందర్భంగా ప్రత్యేక ఆంక్షలు




**ఖమ్మం, మార్చి 13:మహా:** రంగుల పండుగ హెూలీని శాంతియుతంగా, హద్దులు దాటి సమస్యలు సృష్టించకుండా జరుపుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. హెూలీ సందర్భంగా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చినట్లు గురువారం వెల్లడించారు.హెూలీ పేరుతో రోడ్లపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించరాదు.వాహనాలపై గుంపులుగా తిరగడం, పరిచయం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు జల్లడం నిషేధం.అనుమతి లేకుండా ఇతరులపై రంగులు చల్లడం, గొడవలు సృష్టించడం కఠిన చర్యలకు దారి తీస్తుంది.మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో, సాగర్ కెనాల్, మున్నేరు, రిజర్వాయర్ల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం



**కారేపల్లి ,మహా:** ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో గల( సంత) శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి కల్యాణ మహెూత్సవం మంత్రోచ్ఛరణల మధ్య,మంగళ వాయిద్యాలు మోగుతుండగా స్వామి వారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు.అంతకుముందే స్వామి,అమ్మవార్లకు పట్టు వస్త్రాలు,ఆభరణాలను ధరించారు.రంగురంగుల పూలతో అలంకరించి వేధిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం,కంకణ ధారణ రక్షాబంధన్,పాదపక్షాళన,జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ తంతును నడిపించారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు బి.వాసుదేవ శర్మ, దేవేంద్ర ధోని శర్మ,బొల్లోజు సతీష్ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి నల్లమోతుల శేషయ్య,సహాయకుడు మూడు మోహన్,విగ్రహ దాత పెండ్యాల లక్ష్మీనారాయణ-నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత అంతర్జాల వినియోగంతోనే భద్రత

**ఖమ్మం అర్బన్, మార్చ్ 13, మహా:** సాంకేతికత అభివృద్ధితో అంతర్జాల వినియోగం విస్తృతమవుతున్నప్పటికీ, దాని దుర్వినియోగం వల్ల బాలలు, యువత, మహిళలు సైబర్ నేరగాళ్ల కపటాలకు బలవుతున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా అమాయకులను మోసగించి అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, ఆర్థిక నష్టాలకు గురిచేస్తున్న దుస్థితి ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో, ఖమ్మం జిల్లాలో బాలల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాల వినియోగ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, స్కోప్ ఆర్డీ సహకారంతో ఖమ్మం జిల్లాలోని జలగం నగర్ మహిళా సమాఖ్య కార్యాలయంలో



గ్రామ దీపికల కోసం "అంతర్జాలంలో బాలల లైంగిక వేధింపులు %–% తీసుకోవలసిన జాగ్రత్తలు" అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలల సంక్షేమ కమిటీ సభ్యులు దండా లింగయ్య మాట్లాడుతూ, "పిల్లలు అంతర్జాలాన్ని వినియోగిస్తున్నప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి. ఇంటర్నెట్ సద్వినియోగం వారి భవిష్యత్తుకు ఉపయోగకరమవుతుందే గానీ, అలక్ష్యంగా వదిలేస్తే వారు మోసగాళ్ల బారినపడే అవకాశం ఎక్కువ" అని హెచ్చరించారు. సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ, "సామాజిక మాధ్యమాల ద్వారా రోజూ కొత్త రకాల మోసాలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో స్కోప్ ఆర్డీ కోఆర్డినేటర్ సుజాత ,గ్రామ దీపికలు, యూత్ అంబాసిడర్స్, మహిళా సమాఖ్య ప్రతినిధులు, మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 17 మంది మావోయిస్టులు లొంగుబాటు

**మహా భద్రాచలం:** చత్తీస్-ఘడ్ బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులు బీజాపూర్ జిల్లా గంగులూరు ఏరియా కమిటీకి చెందినవారు. లొంగిపోయిన 17 మందిలో తొమ్మిది మందిపై 24 లక్షల రివార్డ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మాజీ మావోయిస్ట్ కమాండర్ దినేష్ ద్వారా ఈ 17 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారం రోజుల క్రితం పోలీసుల ఎదుట గంగులూరు ఏరియా కమిటీ కమాండర్ దినేష్ మొడియం దంపతులు లొంగిపోయారు.



## కూరపాటి గోవిందుకు నివాళి

**ముదిగొండ మార్చి 13 మహా:** మండలపరిధిలో బాణాపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సానుభూతిపరులు కూరపాటి గోవిందు చిత్రపటానికి సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,భద్రాచలం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సామల అజయ్ కుమార్ తోపాటు,పార్టీ మండల మాజీ కార్యదర్శి కూరపాటి శ్రీనుతో కలిసి గురువారం పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.గోవింద మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు.



## ఉపాధి హామీ పనులు పరిశీలన

**ముదిగొండ మార్చి 13 మహా :** మండలపరిధిలోని న్యూలక్ష్మీపురం, అమ్మపేట గ్రామాలలో 2024-25 సంవత్సరంకు చేపట్టిన ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలను క్షేత్రస్థాయిలో ఏపిడి శ్రీదేవి, ఏపీఓ రంగనాయకమ్మ గురువారం సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా వారు కూలీలతో మాట్లాడి ఉపాధి హామీ పనుల మస్టర్,రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మికుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉపాధి హామీ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను వారు ఆదేశించారు.ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలన్నారు.వారి వెంట ఆయా గ్రామ పంచాయితీ సెక్రటరీలు దేగల సురేష్, ఎస్కే మహిముదా,ఫీల్డ్ అసిస్టెంట్లు గోపి స్వరూపరాణి,బెజవాడ రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.



## మహిళలకు అవకాశాలు కల్పించాలి

**ఖమ్మం, మార్చి -13, మహా:** మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ తో కలిసి పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మహిళా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అద్భుత పని తీరు కనబరుస్తున్నారని తెలిపారు. సమాజంలో కొంత మంది అమ్మాయిల పట్ల వివక్ష చూపడం మంచిది కాదని అన్నారు.



**పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు**

బాలల సదనంలో ఉన్న పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బాల సదనం పిల్లలతో ముచ్చటించారు. పిల్లలను క్యాంటీన్ కు తీసుకుని వెళ్లి స్వయంగా భోజనం, స్వీట్ వడ్డించి, వారితో కొంత సమయం ఆహ్లాదంగా గడిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బాల సదనం పిల్లలు ఆహ్లాదకరమైన జీవనం కొనసాగేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లలు ఇటీవలె వెళ్ళిన వండర్ లా అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు.

## జర్నలిస్ట్ల ఆర్థిక సహాయం..

**కూసుమంచి, మార్చి 13, మహా:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో వర్కర్ గా పని చేసిన కూసుమంచి మండలం గైగొళ్ళపల్లి గ్రామానికి చెందిన ఆడెపు వీరబాబు కు కూసుమంచి మండల జర్నలిస్ట్ లు అర్థిక చేయూతను అందించారు. గత కొద్ది నెలల క్రితం క్యాంప్ కార్యాలయ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆడేపు వీరబాబు తీవ్రంగా గాయపడ్డాడు. సుమారు నెల రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం డిచార్జీ అయ్యి కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలో వైద్యసేవలు పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్య సేవల కోసం కూసుమంచి మండలం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు గురువారం ఆయన నివాసానికి వెళ్ళి వీరబాబు ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గట్టుసింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, మాతంగి భార్గవ్, కొండా శ్రీనివాస్ రావు, సారబుడ్ల గోవిందా రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## ఘనంగా ఇంటర్నేషనల్ గణిత దినోత్సవం


**మహా భద్రాచలం:** ప్రభుత్వ కళాశాల భద్రాచలంలో ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ ఆధ్వర్యంలో కళాశాల మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ శ్రీలత పర్యవేక్షణలో అంతర్జాతీయ గణిత దినోత్సవం వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా మండల స్థాయిలో 8, 9 తరగతి విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి వారికి బహుమతుల ప్రధానోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వివిధ పాఠశాలల బాల బాలికలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పాఠశాల పిల్లలకు విద్యాసామగ్రి అందజేత

**కూసుమంచి, మార్చి 13, మహా:** కూసుమంచిమండలం పరిధిలోని గురువారం జక్కేపల్లి గ్రామంలోని జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కీర్తిశేషులు సోమిరెడ్డి నరసింహారెడ్డి( ఎస్పీ రెడ్డి) జ్ఞాపకార్థం అతని కుమారులు గురువారం విద్యాసామగ్రిని పిల్లలకు అందజేశారు. 17 మందికి ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, స్కేళ్ళను, మిఠాయిలు,అర్జున్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, చేతుల మీదుగా పాఠశాల పిల్లలకు పంపిణీ చేశారు. పదో తరగతి పిల్లలందరికీ పరీక్షలు బాగా రాసి పిల్లలందరూ మంచి ప్రయోజకులు కావాలని శుభాకాంక్షలు తెలియజేశా.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ జక్కేపల్లి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారు చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని, పిల్లలకు నాణ్యమైన విద్యను (క్వాలిటీ ఎడ్యుకేషన్) అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని జక్కేపల్లి పాఠశాలలో చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యతో పాటు సకల సౌకర్యాలు పొందాలని స్కూల్ ఉపాధ్యాయురాలు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## 16న కన్నెగంటి 'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ

**ఖమ్మం, మార్చి 13, మహా:** ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, పాఠ్య పుస్తక రచయిత, ప్రధానో పాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలువారిన 'భుజం మీద భూమి' కవితా సంపుటిని ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు మువ్వా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ కాలేజీలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విమర్శకులు జి.లక్ష్మీనర్సయ్య, జిహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ హాజరై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ విమర్శకులు సైదులు ఐనాల సమీక్షించనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమానికి రచయిత్రి పురిమళ్ల సునంద, కవులు రౌతు రవి, వ్నేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, పోతగాని సత్యనారాయణ, యనగందుల దేవయ్య, నామా పురుషోత్తం, అమృతవర్షిణి జయరాజు, టిడబ్ల్యూఆర్ఎస్ లెక్చరర్ ఎస్.రవికుమార్, సిపిఎం నాయకులు సిహెచ్ చలపతిరావు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కన్నెగంటి అరుణకుమారి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నర్సయ్య, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, కోంద్రు బ్రహ్మం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయి తలు, సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.






## హెూలీ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**కూసుమంచి మార్చి 13, మహా:** దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ హెూలీ అని ఈ పండుగ ను సత్య యుగం నుంచి జరుపుకుంటున్నారని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి తెలిపారు. హెూలీ పండుగను మండల ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువత హెూలీ జరుపుకున్న అనంతరం చెరువులోకి. బావుల్లో ఈతకు వెళ్లేవారు నీటిలో లోతు తెలియక మునిగిపోయే అవకాశాలు ఉంటాయి కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.పిల్లల తల్లిదండ్రులు మీ పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించండి పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.





FOLLOW: @ANNTELUGU
14-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
MAHA PATRIKA
మహా పత్రిక
ANN తెలుగు



# సీతారామ ప్రాజెక్టుతో నీటి విప్లవం!

## 8 లక్షల ఎకరాలకు సాగునీరు భవిష్యత్తుకు బంగారు బాట

- రైతులకు అక్షయపాత్ర - 25 లక్షల మందికి రూ.21 వేల కోట్లు రుణమాఫీ
- రూ.10 వేల కోట్లతో రైతు బంధు -అహర్నిశ సేవలో ప్రభుత్వం
- టన్నెల్ లోపల ట్రాక్టర్ నడిపిన మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో స్వర్ణయుగం దిశగా దూసుకెళ్తోంది. ఈ ప్రయాణంలో సీతారామ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలుస్తోంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు గోదావరి జలాల సందడి మిన్నంటనుంది. రైతన్నల కష్టం తీరే రోజు దగ్గరపడుతోంది. భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా సమృద్ధిగా సాగు చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది.

### నీటి కోసం శతాబ్దాల ఆశలు సాకారం!

సీతారామ ప్రాజెక్టు కాలువలు, టన్నెల్స్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన యాతాలకుంట టన్నెల్ పనులను స్వయంగా పరిశీలించారు. టన్నెల్ లోపలకు ట్రాక్టర్ నడుపుతూ వెళ్లి అధికారులకు పనుల పురోగతిపై సూచనలు అందించారు.

### రూ.10 వేల కోట్ల రైతుబంధు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసింది. అంతేగాక, రూ.10 వేల కోట్లు రైతుబంధుకు కేటాయించి, నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది. ప్రత్యేకంగా సన్న వడ్లకు బోనస్ కింద రూ.900 కోట్లకు రూ.1,100 కోట్లు కేటాయించడంతో ఖమ్మం రైతులకు నూతన శక్తి లభించింది.

### నీటి కొరతను తరిమేయనున్న గోదావరి

ప్రత్యేకించి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాగునీటి కొరత సమస్య ఎప్పటికీ తలెత్తకుండా గోదావరి జలాలను వాడకమే శాశ్వత పరిష్కారం అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి కాగానే లంక సాగర్ ప్రాజెక్టు ద్వారా చెరువులకు గోదావరి జలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి తుమ్మల, భూసేకరణ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. "ప్రాజెక్ట్ పనులు ఎక్కడా ఆగిపోకూడదు. భూసేకరణ పరిహారం విషయంలో ఏ కుటుంబాల మధ్య విభేదాలున్నా, వాటిని త్వరగా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలి" అని స్పష్టం చేశారు.

### ఖమ్మం జిల్లాలో అభివృద్ధికి కొత్త దిశ

ఖమ్మం జిల్లాకు గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు, జాతీయ రహదారులు, కొత్త రోడ్డు ప్రణాళికలతో అభివృద్ధి మరో స్థాయికి చేరుకుందని మంత్రి తుమ్మల తెలిపారు. "భవిష్యత్తు వ్యవసాయ రంగానిదే. అందుకే రైతన్నలు హార్టికల్చర్‌పై దృష్టి సారించి ఆర్థిక సుస్థిరత సాధించాలి" అని రైతులకు పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల వెంట ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, ఆర్డీవో రాజేందర్ గౌడ్ తదితర అధికారులు ఉన్నారు

### రైతులకు, అధికారులకు మంత్రి తుమ్మల పిలుపు

"ఇది నా స్వప్న ప్రాజెక్టు. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే నా లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తిచేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి. భూసేకరణలో సహకరించిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని తుమ్మల చెప్పారు.

# సింగరేణి సైలో బంక్ వల్ల ప్రజలకు పెనుముప్పు

- 32 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న గ్రామస్తులు
- సింగరేణి డైరెక్టర్ పా.వెంకటేశ్వర్లు ప్రత్యక్ష పరిశీలన
- సైలో బంక్ తొలగింపు లేదా పునరావాస ప్యాకేజీపై హామీ
- ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని నాయకుల భరోసా







**ఖమ్మం - మహా:** సత్తుపల్లి నియోజకవర్గంలోని కిష్టారం గ్రామం ప్రజలు సింగరేణి సంస్థ కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామం వద్ద ఉన్న సింగరేణి సైలో బంక్ నుంచి ఉద్గారమవుతున్న కాలుష్యంతో గ్రామస్థుల ఆరోగ్యం దెబ్బతింటోంది. ఈ విషయంలో న్యాయం కోరుతూ గ్రామస్థులు గత 32 రోజులుగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, సింగరేణి డైరెక్టర్ పా. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సింగరేణి జీఎం, పీవోలు గ్రామస్థులను కలుసుకొని సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు.

### సింగరేణి సంస్థ కాలుష్య ప్రభావం ప్రజల పోరాటం

కిష్టారం గ్రామంలోని సైలో బంక్ నుంచి వెలువడుతున్న పొగ, ధూళి కాలుష్యం గ్రామ ప్రజలను తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు గురిచేస్తోంది. ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలు పెరిగిపోతుండడంతో స్థానికులు నిరసన బాట పట్టారు. 32 రోజులుగా గ్రామ ప్రజలు రిలే నిరాహార దీక్ష నిర్వహించడంతో ఈ సమస్య రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశమైంది.

### సింగరేణి డైరెక్టర్ ప్రత్యక్ష పరిశీలన

సింగరేణి డైరెక్టర్ పా. వెంకటేశ్వర్లు, స్థానిక కాంగ్రెస్ నేతలు, సింగరేణి జీఎం, పీవోలు కలిసి సమస్యను పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడిన వారు, కాలుష్య ప్రభావాన్ని స్వయంగా పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హామీ ఇచ్చారు.

### సైలో బంక్ తొలగింపు లేదా పునరావాస ప్యాకేజీ -హామీలు

కిష్టారం గ్రామం వద్ద ఉన్న సైలో బంక్‌ను పూర్తిగా తొలగించడమో లేక 2013 పునరావాస చట్టం ప్రకారం గ్రామస్తులకు ప్యాకేజీ అందించడమో చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని నాయకులు స్పష్టం చేశారు.

### ప్రభుత్వానికి నివేదిక - త్వరలో పరిష్కారం

సింగరేణి డైరెక్టర్, స్థానిక కాంగ్రెస్ నేతలు, సంబంధిత అధికారులు ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. తెలంగాణ మంత్రివర్గ సభ్యులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతోనూ దీనిపై చర్చిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### తాత్కాలికంగా రిలే నిరాహార దీక్ష విరమించండి

ప్రజల పోరాటం న్యాయమైనదేనని గుర్తించిన కాంగ్రెస్ నాయకులు, సమస్య పరిష్కారం కోసం తాము ముందుండి పోరాడతామని స్పష్టం చేశారు. తాత్కాలికంగా రిలే నిరాహార దీక్ష విరమించాలని గ్రామ ప్రజలకు సూచించారు. సమస్యకు సరైన పరిష్కారం వచ్చే వరకు ప్రజల వెంటే నిలబడతామని డాక్టర్ మట్టా దయానంద్ స్పష్టంచేశారు.

### తిరుగుబాటు లేకుండా శాశ్వత పరిష్కారం అవసరం

కిష్టారం గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలతో అల్లాడిపోకుండా, కాలుష్య ప్రభావం తొలగిపోయేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. కాలుష్యాన్ని తగ్గించే మార్గాలను అన్వేషించి, గ్రామ ప్రజలకు న్యాయం చేయడం అత్యవసరం. సింగరేణి సంస్థ ఈ విషయంలో బాధ్యత వహించి, తగిన చర్యలు తీసుకుంటుందా? ప్రభుత్వం సమస్యను త్వరగా పరిష్కరిస్తుందా? అనే ప్రశ్నలకు సమాధానం సమీప భవిష్యత్తులో తెలుస్తుంది.



# ఎల్ఆర్ఎస్... పక్కా స్కామ్!

## ఖమ్మం ప్రజలకు కొత్త భారమైన ఎల్ఆర్ఎస్! ఓపెన్ స్పేస్ చార్జీల మాయ .. కోట్లకు కోట్ల వసూళ్లు!

- లేని పార్కుల పేరుతో డబ్బుల దోపిడీ .. ఖమ్మం ప్రజలు ఎవరు అడుగుతారు?
- ఒకే లేఔట్ ..ఒక్కో ప్లాట్‌కు ఒక్కో రేటు! లెక్కలు ఏంటి?
- గ్రామపంచాయతీ ప్లాట్లు అక్రమమా? మరి అనుమతిచ్చిన అధికారులు?
- ప్రభుత్వ శాఖలే అనుమతిస్తే, ఇప్పుడు అక్రమం ఎలా?
- డబ్బు చెల్లిస్తే దొంగ గౌరవస్తుడవుతాడా?

ఖమ్మం - మహా: ఖమ్మం జిల్లా ప్రజలకు ఎల్ఆర్ఎస్ స్కీమ్ కొత్త భారం అయింది. 'ఒకటిన్నర లక్ష చెల్లించండి... లేకపోతే మీ ప్లాటు అక్రమం!' అంటూ వచ్చిన ప్రభుత్వ నోటీసులు ప్రజలను తీవ్రంగా కలవరపరిచాయి. సం వత్సరాల క్రితం గ్రామపంచాయతీ అనుమతులతో, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా లావాదేవీలు పూర్తయిన ప్లాట్లు ఇప్పుడు అక్రమమని ప్రకటించడం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు.

**ప్లాటు కొన్నా, ఇప్పుడు అక్రమమా?**

ఖమ్మం రైతు గోపన్న కథ - లక్షల మందికి అద్దం ! ఖమ్మంలో నివసించే గోపన్న అనే రైతు, తన కొడుకు భవిష్యత్తు కోసం కొన్నేళ్ల క్రితం గ్రామానికి సమీపంలోని ఓ లేఔట్‌లో తన పొలం అమ్మేసి ఓ ప్లాట్ కొనుగోలు చేశాడు. బ్యాంకు లోన్ తీసుకొని, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్లాట్‌ను తన పేరిట రిజిస్టర్ చేయించుకున్నాడు. 'ఇదే నా కలల ఇల్లు...' అని తన కుటుంబానికి చెప్పిన రోజే ప్రభుత్వం నుండి ఒక లేఖ వచ్చింది!

**'మీ ప్లాటు అక్రమం!'**

'ఏంటి? మా దగ్గర అన్ని ధృవీకరణ పత్రాలున్నాయి. బ్యాంకు లోన్ కూడా తీసుకున్నాం!' 'కానీ, కొత్త రూల్స్ ప్రకారం ఇది అక్రమ లేఔట్‌లో ఉంది. రెగ్యులరైజ్ కావాలంటే మీరు ఒకటిన్నర లక్ష రూపాయలు చెల్లించాలి!' గోపన్న గుండె ఝల్లుమంది! 'ఇప్పుడు డబ్బులు చెల్లిస్తే ప్లాటు లీగల్ అవుతుందా? చెల్లించకపోతే అక్రమమా?'

**'అవును! ఇది ప్రభుత్వ పాలసీ!'**

'అంటే... డబ్బులు కడితే దొంగలు సత్పురుషులవుతారా?'
'ఇది ప్రభుత్వ స్కీమ్ సార్! మీరు డబ్బు కట్టండి, లేదా ప్లాటు లీగల్ కాదు!'

### ఒకే లేఔట్ - ఒక్కో ప్లాట్‌కు ఒక్కో చార్జీ!

గోపన్న తన పక్కవాడిని అడిగాడు. 'నీ ప్లాట్‌కి ఎంత ఎల్ఆర్ఎస్ చార్జీ వచ్చింది?'
'నాకు లక్ష రూపాయలు సర్!'
'ఏంటి! నాకెందుకు ఎక్కువ? మనిద్దరం ఒకే లేఔట్‌లో కదా ఉన్నది?'
'అదే విషయం సార్. ఒక్కొరికి ఒక్కో రేటు! ఎవరికీ ఏమి లెక్కలేవు!'
ఇది లెక్కల మిస్టేకా? లేక లెక్క లేని దందా?

### పార్కు లేదు - కానీ పార్కు ఫీజు ఉంది!

గోపన్న ఇంకో విషయం అడిగాడు.
'ఓపెన్ స్పేస్ చార్జీ ఎందుకు వసూలు చేస్తున్నారు?'
'మీ లేఔట్‌లో పార్కు లేదు కదా!
కాబట్టి మేము కొత్తగా
పార్కు కొంటాం!'
'అయితే ఇప్పటి వరకు ఏ లేఔట్‌కైనా ప్రభుత్వం కొత్తగా
పార్కు కొనిచ్చిందా?'
ఇదే ప్రశ్న ఖమ్మం ప్రజలందరిదీ!
లేని పార్కుల పేరుతో కోట్ల
రూపాయలు గుంజి, ఆ డబ్బు
ఏమవుతుందో ఎవరికీ అర్థం
కాకుండా ఓ పెద్ద గందరగోళం.
'పార్కు లేదు - ఫీజు ఉంది! లేఔట్
అక్రమం - డబ్బులు కడితే
లెజిటిమేట్! అసలు ఇదంతా
ఏ లెక్క?'

### ప్రజలు ఎవరు నమ్మాలి?

- గోపన్న ఎలక్షన్ల ముందు నాయకుల మాటలు గుర్తు చేసుకున్నాడు...
- 'ఇంటి పట్టాలు ఇస్తాం! ప్లాట్లకు లీగల్ స్టేటస్ తెస్తాం!'
- ఇప్పుడు అదే నాయకుడి ప్రభుత్వం ప్లాట్లు అక్రమమని చెబుతోంది!
- ఇక గోపన్నకు తెలిసొచ్చింది. ఇక్కడ న్యాయం గెలవదు, పోరాటమే గెలవాలి!
- 'ఏం చెయ్యాలి?' అని గోపన్న తన స్నేహితులను అడిగాడు.
- 'బయటికి రావాలి! పోరాడాలి! ప్రభుత్వాన్ని నిలదీయాలి!'
- ఇప్పుడే మేల్కొనే సమయం! లేదంటే, ప్రభుత్వ పథకాలు పేరుతో ఇంకా ఎన్నో స్కాములు మనపై పడతాయి!
- 'ప్లాట్ కొన్నామంటే మోసపోయినట్టేనా?'
- 'ప్రభుత్వం మారాలి? లేక ప్రజలు పోరాడాలా?'
- ఈ కథలో గోపన్న ఒక్కడు కాదు... ప్రతి గోపన్న మనమే!
- ఖమ్మం ప్రజలు - నిద్రలేచే సమయం వచ్చింది!

### ప్రభుత్వమే తేల్చుకోవాలి - అక్రమం ఎవరిది?

గోపన్న ఇంకో ప్రశ్న అడిగాడు. 'ఈ ప్లాట్లకు అనుమతి ఎవరు ఇచ్చారు?'
'గ్రామపంచాయతీ!' 'రిజిస్ట్రేషన్ ఎవరు చేసారు? 'ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ!'
'ఇప్పుడు అక్రమమని చెప్పింది ఎవరు? 'ఇంకా అదే ప్రభుత్వం!'
గోపన్న కోపంతో అరిచాడు. 'అంటే... ప్రభుత్వమే అనుమతి ఇచ్చింది, ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసింది, ప్రభుత్వమే ఇప్పుడు అక్రమమంటోంది! ఇది ఏ పంచాయితీ?'
'పక్కా దందా సార్!' 'ఇంకా మనం నమ్మాల్సిందేనా?'
'నమ్మితే డబ్బులు పోతాయి, నమ్మకపోతే ప్లాట్లు పోతాయి!'